క్లుప్తంగా

ఘనంగా ఇరుముడి పూజ



పూజా కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు

షాద్‌నగర్: పట్టణంలోని శివమారుతీ గీతా అయ్యప్ప మందిరంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణానికి చెందిన లింగారం రమాదేవి, జనార్ధన్ దంపతులు అయ్యప్ప భక్తులకు అన్నప్రసాద కార్యక్రమాన్ని చేపట్టారు. అదేవిధంగా మాలలు ధరించి శబరి వెళ్తున్న స్వాములకు గురుస్వామి శ్రీశ్రీశ్రీ గిరీశ్‌నాయక్ ఇరుముడులు కట్టారు. కార్యక్రమంలో దేవాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు లష్కర్‌నాయక్, సభ్యులు రేటికల్ నందీశ్వర్, కృష్ణయ్య, ఆకుల వీరేశ్, ఆర్‌ఎస్ రాజు, రాజగోపాల్, జంగయ్య, శ్రీను, పాండు, అందె మోహన్, కోటిలింగం గౌడ్, వెంకటేశ్, వంశీ, సురేశ్, రవియాదవ్, వెంకటేశ్, మన్నె రవి, సుమన్‌గౌడ్, భానుప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

మతసామరస్యాన్ని చాటిన ముస్లిం యువకుడు



అన్నదాత ముస్తఫాను సన్మానిస్తున్న స్వాములు

షాబాద్: అయ్యప్ప స్వాములకు శనివారం షాబాద్ గ్రామానికి చెందిన డాక్టర్ ముస్తఫా అన్నదానం చేసి మతసామరస్యాన్ని చాటి చెప్పారు. ఆయనే స్వయంగా స్వాములకు భిక్ష అందించాడు. అనంతరం అయ్యప్ప భక్తులు ముస్తఫాను సన్మానించారు. కార్యక్రమంలో గురుస్వాములు దర్పల్లి రవీందర్‌గౌడ్, బాల్‌రాజ్, రాజేందర్‌గౌడ్, కమ్మరి శ్రీను, ఎన్.నర్సింలు, స్వాములు, తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

ఎంఈఓ పురందాస్



నూతన సంవత్సర కేలండర్, డైరీ ఆవిష్కరిస్తున్న ఎంఈఓ పురందాస్

చేవెళ్ల: ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించేందుకు నిపుణులైన ఉపాధ్యాయులు అందుబాటులో ఉన్నారని ఎంఈఓ పురందాస్ అన్నారు. మండల కేంద్రంలో శనివారం టీఎస్ యూటీఎఫ్ మండల శాఖ నూతన సంవత్సర క్యాలెండర్, డైరీని ఆ సంఘం జిల్లా కార్యదర్శి మహ్మద్ అక్బర్‌తో కలిసి ఎంఈఓ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసించే విద్యార్థులకు గుణాత్మకమైన విద్యనందించే బాధ్యత ఉపాధ్యాయులదేనన్నారు. ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతరం టీఎస్ యూటీఎఫ్ పోరాటం చేస్తుందన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ప్రవీణ్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు కిరణ్ మహేందర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు విజయ్ కుమార్, కోశాధికారి కృష్ణ, సభ్యులు వీరయ్య, యాదగిరి, మధుకర్, పాండ్యా, అక్షయ్, పావనీలతా, రవీందర్ తదితరులు ఉన్నారు.

95శాతం ఇళ్ల సర్వే పూర్తి

ఎంపీడీఓ సంధ్య



హిమాయత్‌నగర్‌లో ఇందిరమ్మ ఇళ్ల సర్వే నిర్వహిస్తున్న అధికారులు

మొయినాబాద్‌రూరల్: ప్రభుత్వం ప్రజాపాలనలో ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్నవారు ఎవరైనా మిగిలి ఉంటే మీమీ గ్రామాల్లోని అధికారుల వద్ద త్వరగా పూర్తి చేసుకోవాలని ఎంపీడీఓ సంధ్య పేర్కొన్నారు. శనివారం ఆయా గ్రామ పంచాయతీలను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వం చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేను అన్ని గ్రామాల్లో పకడ్బందీగా నిర్వహించామన్నారు. మండలంలో 14,876 మంది దరఖాస్తులు చేసుకోగా అందులో 14 వేలకుపైగా దరఖాస్తుల వివరాలను తీసుకున్నామన్నారు. మండలంలో 95 శాతం సర్వే పూర్తయిందన్నారు. ఇంకా వివరాలు అందించినవారు ఎవరైనా ఉంటే త్వరగా సంబంధిత అధికారులను సంప్రదించి పూర్తి చేసుకోవాలని కోరారు. ప్రభుత్వం ఇచ్చిన గడువులోగా ఆన్‌లైన్ నమోదులో ఉండాలని ఆమె పేర్కొన్నారు.

పచ్చదనం.. పరిచేలా

గ్రామాల్లో పచ్చదనాన్ని పెంచేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనమహోత్సవ కార్యక్రమానికి అధికారులు సన్నద్ధమవుతున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయా నర్సరీల్లో ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యం మేరకు మొక్కలు పెంచేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఉపాధి సిబ్బందితో నర్సరీల్లో బ్యాగ్ ఫిల్లింగ్ పనులు చేపడుతున్నారు. అధికారులు నిరంతరం సందర్శిస్తూ కూలీలకు సలహాలు ఇస్తున్నారు.

మండలంలో 4 లక్షల 50 వేల మొక్కలు పెంచేందుకు ఏర్పాట్లు

- నర్సరీల్లో పూర్తయిన బ్యాగ్ ఫిల్లింగ్ పనులు
- త్వరలోనే విత్తనాలు నాటేందుకు చర్యలు
- జూలైవరకు సిద్ధం చేసేందుకు ప్రణాళిక



కుమ్మరిగూడలో నర్సరీని పరిశీలిస్తున్న ఎంపీఓ శ్రీనివాస్, ఏపీఓ వీరాసింగ్

షాబాద్: గ్రామాల్లో పచ్చదనాన్ని పెంపొందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం వనమహోత్సవ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఈ నేపథ్యంలో అధికారులు మొక్కలు నాటేందుకు ప్రభుత్వ స్థలాలు, పాఠశాలలు, రోడ్లకు ఇరువైపులా స్థలాలను ఎంపిక చేసే పనుల్లో నిమగ్నమయ్యారు. ఇందుకు సంబంధించి మొక్కల పెంపకానికి నర్సరీల నిర్వహణ పనులు మండలంలో ముమ్మరంగా సాగుతున్నాయి. ఈ సారి మండలంలో 4లక్షల 50వేల మొక్కలు నాటడమే లక్ష్యంగా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. అందుకే అధికారులు గతేడాది కంటే ముందుగానే ఈసారి బ్యాగ్ ఫిల్లింగ్ పనులు పూర్తిచేసిన నర్సరీలపై ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. అన్ని గ్రామ పంచాయతీల్లోని నర్సరీల్లో విత్తనాలు నాటే పనులు పూర్తి చేయాలనే లక్ష్యంతో నిరంతరం మండల అధికారులు నర్సరీలను సందర్శిస్తూ ఫీల్డ్ అసిస్టెంట్లు, కూలీలకు తగిన సూచనలు చేస్తున్నారు.

లక్ష్యం 10వేల మొక్కలు..

మండలంలో ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యం మేరకు మొక్కలు పెంచేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందులో భాగంగా మండల పరిధిలోని 41 గ్రామ పంచాయతీలల్లో మొత్తం 4 లక్షల 50వేల మొక్కల పెంచాలనే ప్రభుత్వ లక్ష్యం మేరకు ఉపాధి సిబ్బంది పనులు చేపడుతున్నారు. ప్రతీ పంచాయతీకి 10 వేల మొక్కలు పెంచేందుకు అవసరమైన బ్యాగ్ ఫిల్లింగ్ పనులు పూర్తిచేశారు. అదేవిధంగా మొక్కలు నాటేందుకు అవసరమైన ప్రాంతాలను ముందుగానే గుర్తిస్తున్నారు.

అవసరమైన మొక్కలు నాటేందుకు..

మండలంలోని 41 గ్రామ పంచాయతీల్లో ఏర్పాటు చేసిన నర్సరీలో ఇప్పటికే విత్తనాలు నాటే పనులు కొనసాగుతున్నాయి. నర్సరీల్లో ముఖ్యంగా తాటి, ఈత, కానుగ, నేరేడు, స్పటోడియా, గుల్మోరా, రాగి, మర్రి, చింత, సీతాఫలం, తులసీ, కలమంద మొక్కల విత్తనాలను ఎక్కువగా నాటిస్తున్నట్లు ఎంపీడీఓ అపర్ణ, ఏపీఓ వీరాసింగ్ తెలిపారు. గ్రామా ల్లో ఇళ్ల వద్ద నాటుకునేందుకు వీలుగా గులాబీ, గన్నేరు. మందారం, నందిదర్ధిన, బొప్పాయి, కరివేపాకు, మునగ, జామ, దానిమ్మ, నిమ్మ మొక్కలకు సంబంధించిన విత్తనాలు సైతం నాటిస్తున్నట్లు వెల్లడించారు.



షాబాద్ నర్సరీలో పనులను పరిశీలిస్తున్న ఎంపీడీఓ అపర్ణ

ఏర్పాట్లు పూర్తిచేశాం



మండలంలోని ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన నర్సరీల్లో నల్ల, ఎర్రమట్టిని బ్యాగుల్లో నింపించాం. విత్తనాలు నాటేందుకు ఏర్పాట్లు చేశాం. కొన్ని గ్రామ పంచాయతీల్లో ఇప్పటికే విత్తనాలు మొలకెత్తాయి. 2025 జూలై నాటికి మొక్కలు నాటేందుకు సిద్ధంగా ఉంచేందుకు ఏర్పాట్లు పూర్తిచేశాం. వర్షాలు కురిసిన వెంటనే గుంతలు తీయించి మొక్కలు నాటిస్తాం. – వీరాసింగ్, ఏపీఓ

రైతు సమస్యలపై పోరాటం

- భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా సహ కార్యదర్శి సత్యనారాయణరెడ్డి

చేవెళ్ల: రైతు సమస్యల పరిష్కారానికి భారతీయ కిసాన్ సంఘ్ నిరంతరం పనిచేస్తోందని ఆ సంఘం జిల్లా సహ కార్యదర్శి జి.సత్యనారాయణరెడ్డి అన్నారు. మండలంలోని కందవాడ గ్రామంలో శనివారం భారతీయ కిసాన్ సంఘ్ గ్రామ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా, మండల కమిటీకి చెందిన సంఘం సభ్యులు పాల్గొన్నారు. గ్రామంలో నూతన కమిటీని ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారతీయ కిసాన్ సంఘం అనేది ఏ పార్టీలకు అనుబంధం లేకుండా రైతు సమస్యలపై పనిచేస్తోందన్నారు. గ్రామాల్లో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయా శాఖల అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. ప్రతి గ్రామంలో ఈ సంఘాలను బలోపేతం చేసుకుంటే సమస్యలు ఎప్పటికప్పుడూ పరిష్కరించుకునే అవకాశం ఉంటుందన్నారు. ఈ సందర్భంగా కందవాడ గ్రామ నూతన కమిటీని ఎన్నుకొని ప్రకటించారు. అధ్యక్షుడిగా ఎస్.కృష్ణారెడ్డి, కార్యదర్శిగా కె.విశ్వనాథం, సభ్యులుగా రవీందర్‌రెడ్డి, బల్వంత్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, రంగారెడ్డి, సాయిగౌడ్, మల్లేశ్,దశరథ్, తదితరులను ఎన్నుకున్నారు. సమావేశంలో జిల్లా కోశాధికారి పెంటారెడ్డి, మండల కమిటీ సభ్యులు వీరేశం, ఈశ్వరప్ప, శివుడు, నర్సింహారెడ్డి, గ్రామస్తులు, రైతులు పాల్గొన్నారు.

ఆశవర్కర్ల వేతనాలు పెంచాలి



షాద్‌నగర్: మంత్రికి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు, ఆశవర్కర్లు

- మంత్రి సీతక్కకు సీఐటీయూ నాయకుల వినతి

షాద్‌నగర్: ఆశవర్కర్లకు కనీస వేతనం రూ.18వేలు అందించాలని కోరుతూ సీఐటీయూ నాయకులు మంత్రి సీతక్క, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు వినతి పత్రం అందజేశారు. శనివారం షాద్‌నగర్ పర్యటనలో భాగంగా మధురాపూర్ గ్రామానికి విచ్చేసిన మంత్రిని సీఐటీయూ నాయకులు కలిసి వినతి పత్రం అందజేశారు. నెలకు కనీసం రూ.18వేల వేతనం ఇవ్వాలని, అదేవిధంగా పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని కోరారు. గత పాలకులు ఆశవర్కర్లను నమ్మించి మోసం చేశారని పేర్కొన్నారు. సమాన పనికి సమాన వేతనాన్ని ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎస్.రాజు, సంఘం నాయకులు బీసన సాయిబాబ, శ్రీనునాయక్, పద్మారెడ్డి, రాయకంటి గోపాల్, ఆశవర్కర్లు సునీత, లలిత, రాధిక, కేతన, పావని, షకీలా, సుమలత, సునీత, పుష్ప, శ్రీదేవి, విజయ తదితరులు పాల్గొన్నారు.

చేగూరును మండల కేంద్రంగా ఏర్పాటు చేయండి

నందిగామ: అన్ని రకాల సౌకర్యాలు కలిగి.. అనేక గ్రామాలకు అనుకూలంగా ఉన్న చేగూరును మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని మాజీ ఎంపీపీ శివశంకర్‌గౌడ్ మంత్రి సీతక్కకు విజ్ఞప్తి చేశారు. మండల పరిధిలోని అప్పారెడ్డిగూడ, వీర్లపల్లి, చేగూరు గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమానికి హాజరైన మంత్రికి శివశంకర్‌గౌడ్ చేగూరు మండల ఏర్పాటు విషయాన్ని వివరించారు. చేగూరుతో పాటు పక్కనే కన్హా ఆశ్రమం, బుగ్గోనిగూడ, బండోనిగూడ, వెంకమ్మగూడ, నర్సప్పగూడ, వీర్లపల్లి, ఈదులపల్లి, మామిడిపల్లి తదితర గ్రామాలకు అతి సమీపంలో ఉందని, పక్కనే అంతర్జాతీయ యూనివర్సిటీ, ప్రపంచంలోనే అతిపెద్ద ధ్యాన కేంద్రం ఉందని వివరించారు. ఈ విషయమై మంత్రి సీతక్క సానుకూలంగా స్పందించారు. చేగూరును మండల కేంద్రంగా ఏర్పాటు చేసే ప్రక్రియను పరిశీలిస్తామని, స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సీఎంను ఒక్కసారి కలిసి విజ్ఞప్తి చేస్తే సరిపోతుందని చెప్పారు. అదే విధంగా జిల్లా వ్యాప్తంగా నూతనంగా 22 గ్రామ పంచాయతీలు ఏర్పాటు కాబోతున్నాయని మంత్రి చెప్పారు.

కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి



మాట్లాడుతున్న విష్ణువర్ధన్‌రెడ్డి

- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు విష్ణువర్ధన్‌రెడ్డి

షాబాద్: పార్టీని బలోపేతం చేసేందుకు కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఎంఎస్ గార్డెన్‌లో మండల అధ్యక్షుడు కిరణ్ ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షుల ఎన్నికకు అభిప్రయాలు సేకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మండల అధ్యక్షులు పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజారిటీ సీట్లు రావాల్సిన బాధ్యత నూతన మండల అధ్యక్షులదే అన్నారు. పార్టీ బలోపేతానికి ప్రతీ కార్యకర్త నిరంతం కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో మండల బీజేపీ నాయకులు పీసరి సతీష్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, రాము, క్యామ నారాయణ, కూతురు మహేందర్, మాణెయ్య, రాజు, తదితరులున్నారు.

కార్మికులపై వేధింపులు సరికాదు

- సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దేవేందర్



నిరసన తెలుపుతున్న దేవేందర్, కార్మికులు

షాబాద్: గ్రామ పంచాయతీ కార్మికులపై వేధింపులకు పాల్పడుతున్న కార్యదర్శిని వెంటనే సస్పెండ్ చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ డిమాండ్ చేశారు. శనివారం షాబాద్ మండల పరిషత్ కార్యాలయం ఎదుట సర్దార్‌నగర్ జీపీ కార్మికులు కార్యదర్శిని సస్పెండ్ చేయాలని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండల పరిధిలోని సర్దార్‌నగర్ జీపీ కార్మికుల వేతనాలు కట్ చేస్తూ వేధింపులకు పాల్పడుతున్న కార్యదర్శిని విధుల నుంచి తొలగించాలన్నారు. చాలీచాలని జీతాలతో పనిచేస్తున్న కార్మికులపై వేధింపులకు పాల్పడడం సరికాదన్నారు. జిల్లా కలెక్టర్, పంచాయతీ అధికారి వెంటనే స్పందించి పంచాయతీ కార్యదర్శిని సస్పెండ్ చేయాలని కోరారు. క్యాక్రమంలో కార్మికులు నర్సింహ, పాపయ్య, శోభ తదితరులు ఉన్నారు.

బాధితుడికి ఫోన్ అప్పగింత

ఆర్టీసీ అధికారులకు కృతజ్ఞతలు తెలిపిన వ్యక్తి

చేవెళ్ల: ఆర్టీసీ బస్సు ప్రయాణంలో సెల్‌ఫోన్ పోగొట్టుకున్న వ్యక్తికి బస్సులో దొరికిన ఫోన్‌ను తిరిగి బాధితుడికి ఆర్టీసీ అధికారులు అప్పగించారు. ఈ సంఘటన శంకర్‌పల్లి నుంచి చేవెళ్లకు వచ్చే బస్సులో శనివారం చోటుచేసుకుంది. వికారాబాద్ డిపో మేనేజర్ అరుణ, చేవెళ్ల బస్ స్టేషన్ కంట్రోలర్ రామస్వామి తెలిపిన ప్రకారం వివరాలు.. శంకర్‌పల్లి నుంచి చేవెళ్లకు వస్తున్న బస్సులో షాద్‌నగర్‌కు చెందిన మోహీనుద్దీన్ ప్రయాణం చేస్తున్నాడు. తన సెల్‌ఫోన్ బస్సులో ప్రమాదవశాత్తు పడిపోయింది. ఇది గమనించకుండా చేవెళ్ల బస్‌స్టేషన్‌లో బస్సు దిగి వెళ్లిపోయాడు. బస్సులో ప్రయాణికులు ఫోన్ దొరికిందని కండక్టర్‌కు ఇవ్వటంతో అతడు దానిని బస్‌స్టేషన్‌లో ఉండే కంట్రోలర్ రామస్వామికి అందజేశాడు. కాసేపటికి సెల్‌ఫోన్ పోగొట్టుకున్న వ్యక్తి మోహీన్‌ద్దీన్ ఫోన్ లేకపోవటంతో తిరిగి బస్‌స్టేషన్‌కు వచ్చి ఫోన్ పోయిందని వెతుకున్నాడు. బస్సులో కూడా చూసి కంట్రోలర్ వద్దకు వెళ్లి బస్సులో తన ఫోన్ పోయిందనే విషయం చెప్పాడు. దీంతో అతడు అతని వివరాలు అడిగి ఎక్కడి నుంచి ఎక్కడికి వెళ్తున్నావు అని అడిగి దొరికిన ఫోన్ అతడిదేనని నిర్ధారణ చేసుకొని డిపో మేనేజర్ అరుణకు సమాచారం అందించి ఆమె ఆదేశాలతో ఫోన్‌ను బాధితుడికి అందజేశారు. ఆర్టీసీ అధికారులకు బాధితుడు కృతజ్ఞతలు తెలిపాడు.

ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరి

- ఎంవీఐ వాసు



మాట్లాడుతున్న ఎంవీఐ వాసు

షాద్‌నగర్: వాహనదారులందరూ విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని షాద్‌నగర్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ వాసు సూచించారు. జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని శనివారం పట్టణంలోని ఎంవీఐ కార్యాలయ ఆవరణలో ప్రైవేట్ పాఠశాలల బస్సు డ్రైవర్లకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంవీఐ వాసు మాట్లాడుతూ... వాహనదారులు విధిగా రహదారి భద్రత, రోడ్డు నిబంధనలు పాటించాలని సూచించారు. నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపొద్దని, పరిమితి సంఖ్య కంటే అధికంగా ప్రయాణికులను వాహనాల్లో ఎక్కించుకోవద్దని సూచించారు. ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలని, డ్రైవింగ్ లైసెన్సులు ఉన్నవారు మాత్రమే వాహనాలు నడపాలన్నారు. కార్లు నడిపించే వారు విధిగా సీటు బెల్టు ధరించాలని, ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపొద్దన్నారు. అదేవిధంగా వాహనదారులు వాహనాలకు సంబంధించిన పత్రాలను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ప్రమాదాల నివారణలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలన్నారు. సమావేశంలో ఏఎంవీఐ మహ్మద్ ఫరానా ఆనీఫ్, సీనియర్ అసిస్టెంట్ వినయ్, కానిస్టేబుల్ శ్రీకాంత్, హోంగార్డులు భూపాల్, అశోక్, సిబ్బంది అశోక్, రాజేశ్, ప్రవేటు స్కూల్ బస్సుల డ్రైవర్లు, వాహనదారులు పాల్గొన్నారు.

రైతులకు అవసరమయ్యే మొక్కలు పెంచాలి



నర్సరీని పరిశీలిస్తున్న ఎంపీడీఓ ప్రవీణ్‌కుమార్

కొందుర్గు: రైతులు ఇష్టంగా తమ పొలాల వద్ద, ఇళ్ల వద్ద పెంచుకునే మొక్కలనే నర్సరీల్లో పెంచాలని జిల్లేడ్ చౌదరిగూడ ఎంపీడీఓ ప్రవీన్ కుమార్ అన్నారు. శనివారం ఆయన గుంజల్‌పహాడ్ గ్రామాన్ని సందర్శించి ఇందిరమ్మ ఇళ్ల సర్వేతో పాటు గ్రామంలో నర్సరీ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నర్సరీలో చేపట్టే మొక్కల పెంపకంలో ఎర్రమట్టి, నల్లమట్టితో పాటు ఎరువు నిర్ణీత ప్రమాణాలు ఉండేలా చూడాలని సూచించారు. మొక్కలు ఏపుగా పెరిగేలా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏపీఎం నర్సింలు, పంచాయతీ కార్యదర్శులు వివేక్‌వర్ధన్, సుధాకర్, టీఏ దేవోజి పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



క్రీడాకారులతో మాజీ ఎమ్మెల్యే

కొందుర్గు: ప్రభుత్వాలు గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించాలని మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు. శనివారం జిల్లేడ్ చౌదరిగూడ మండలం పెద్దఎల్కిచర్ల ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ క్రీడాకారుల్లో దాగి ఉన్న క్రీడా నైపుణ్యం వెలికితీసేందుకు ఇలాంటి టోర్నమెంట్లు వేదికలవుతాయన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రతీ గ్రామంలో క్రీడా మైదానం ఏర్పాటు చేశారన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని సూచించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల కమిటీ అధ్యక్షుడు సయ్యద్ హఫీజ్, నాయకులు రాజేశ్‌పటేల్, బాబురావు, జబ్బార్, సత్య ప్రమోద్‌రావు, జహంగీర్, గౌస్, మానయ్య, రాములు, వెంకట్రాములు, మోతిలాల్, సలీం, శేఖర్, చందు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ పేదలకు వరం

మాడ్గుల: సీఎంఆర్‌ఎఫ్ నిరుపేదలకు వరం అని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. మండల పరిధిలోని నల్లచెరువు గ్రామానికి చెందిన వెంకటయ్యకు ప్రభుత్వం ద్వారా రూ.18 వేల చెక్కు మంజూరైంది. ఈ మేరకు శనివారం నగరంలోని ఆయన నివాసంలో లబ్ధిదారుడికి అందజేసి మాట్లాడారు. నిరుపేదల ఆరోగ్యానికి ప్రభుత్వం భరోసా కల్పిస్తూ సీఎంఆర్‌ఎఫ్ ద్వారా నిధులు మంజూరు చేస్తుందన్నారు. అర్హులందరూ ఈ పథకాన్ని వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు నవీన్ గౌడ్, శ్రీశైలం, కృష్ణ, శేఖర్ తదితరులు ఉన్నారు.

మెనూ పాటించకుంటే చర్యలు

- ఆర్డీఓ చంద్రకళ



విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న ఆర్డీఓ, తహసీల్దార్

శంకర్‌పల్లి: హాస్టళ్లలో విద్యార్థులకు ప్రభుత్వం సూచించిన ప్రకారం భోజనం అందించాలని ఆర్డీఓ చంద్రకళ అన్నారు. శనివారం పట్టణంలోని ఎస్సీ బాలుర హాస్టల్‌ను తహసీల్దార్ సురేందర్, డిప్యూటీ తహసీల్దార్, హాస్టల్ ప్రత్యేకాధికారి బాలకృష్ణారెడ్డితో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ.. విద్యార్థులకు ప్రతి నిత్యం రుచికరమైన భోజనం అందించాలన్నారు. ప్రతి నెల ఆకస్మిక తనిఖీలు చేపడుతామని, మెనూలో లోటు పాట్లు జరిగితే చర్యలుంటాయని వార్డెన్, సిబ్బందిని హెచ్చరించారు. హాస్టల్‌లో శుచి, శుభ్రత పాటించాలని, అదేవిధంగా ఆవరణలోని మున్సిపల్ వాహనాలను వెంటనే తొలగించాలని కమిషనర్‌కి ఫోన్‌చేసి సూచించారు. మున్సిపాలిటీ పరిధిలోని సింగాపురంకి చెందిన చెన్నారెడ్డి విద్యార్థుల కోసం దుప్పట్లు తీసుకురాగా వాటిని ఆర్డీఓ పంపిణీ చేశారు.

నియోజకవర్గ అభివృద్ధికి కృషి

- ఎమ్మెల్యే కాలె యాదయ్య

శంకర్‌పల్లి: చేవెళ్ల నియోజకవర్గ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే కాలె యాదయ్య పేర్కొన్నారు. శనివారం శంకర్‌పల్లి మండల పరిషత్ కార్యాలయంలో 65 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు, ఆరుగురికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేద ప్రజల ఆరోగ్యానికి భరోసా కల్పించడానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకిచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం తప్పనిసరిగా నెరవేర్చుతుందన్నారు. ప్రభుత్వం అందించే పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాని ఆయన సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మి, వైస్ చైర్మన్ వెంకట్‌రాం రెడ్డి, తహసీల్దార్ సురేందర్, ఇన్‌చార్జి ఎంపీడీఓ గిరి రాజ్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, ఆర్ఐ తేజ, కౌన్సిలర్ చంద్రమౌళి, నాయకులు తదితరులు ఉన్నారు.

ఇస్తేమా ఏర్పాట్లపై చర్చ

శంకర్‌పల్లి: పట్టణంలోని జంబోరి ప్రాంగణంలో జరుగుతున్న ఇస్తేమా ప్రాంతాన్ని ఎమ్మెల్యే కాలె యాదయ్య శనివారం సందర్శించారు. ముస్లిం మత పెద్దలతో సమావేశమై ఏర్పాట్లపై చర్చించారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని చెప్పారు. ఇస్తేమాలో ఏర్పాటు చేసిన ఆస్పత్రిని సందర్శించి, చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించారు. అదేవిధంగా పోలీస్, మున్సిపల్ కంట్రోల్ కేంద్రాలను సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఎలాంటి లోటుపాట్లు రాకుండా చూడాలని ఆదేశించారు. ఆదివారం సాయంత్రం ఇస్తేమా ముగుస్తున్నందున ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా వెళ్లేలా చర్యలు చేపట్టాలని నార్సింగ్ ఏసీపీ రమణగౌడ్‌ను ఆదేశించారు. ఆయనతో పాటు ఆర్డీఓ చంద్రకళ, శంకర్‌పల్లి తహసీల్దార్ సురేందర్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, సీఐలు శ్రీనివాస్‌గౌడ్, వీరబాబు, నాయకులు ప్రవీణ్‌కుమార్, వెంకట్‌రెడ్డి, రఘునందన్‌రెడ్డి, ప్రశాంత్‌రెడ్డి తదితరులు ఉన్నారు.



లబ్ధిదారులతో ఎమ్మెల్యే కాలె యాదయ్య, నాయకుల